మెహదీపట్నం 'మహాదేశాయ్ నర్సింగ్ హెూమ్' పోర్టికోలో 'ఇన్నోవా' కారు వేగంగా వచ్చి ఆగింది. బ్యాక్‌డోర్ తెరుచుకుని ధనుంజయరావు, అతని భార్య సరోజాదేవి దిగి గాభరాగా నర్సింగ్‌హెూమ్ లోపలికెళ్లారు.

వీళ్ల రాక కోసం రిసెప్షన్‌లోనే వేచివున్న నర్సింగ్‌హెూమ్ చీఫ్ డాక్టర్ వీరిని చూస్తూనే "వచ్చేసారా... నమస్కారం... అని డాక్టరే వాళ్లకు ముందుగా నమస్కారం చేసాడు...! చెయ్యడూ మరి... ధనుంజయరావు సార్థక నామధేయుడు. ఆయనకున్న కోట్లు కొద్దీ ఆస్థి ఆయన పేరులోనే వుంది. ఈ ప్రపంచం ధన వంతులకు బ్రహ్మారథం పడుతుంది మరి...

ధనుంజయరావు దంపతులు డాక్టరుకు తిరిగి నమస్కారం చెయ్యాలన్న కర్టసీ కూడా మరిచిపోయి, "డాక్టరుగారూ అర్జెంటుగా రమ్మని ఫోన్ చేసారని వున్నపళంగా పరిగెత్తుకొచ్చాం... మా అమ్మాయికెలా వుంది...? డిస్‌చార్జ్ చేస్తారా...?

"డిస్‌చార్జ్ మాట దేవుడెరుగు...! ముందా పిల్ల బతకాలంటే ఆమెకు స్కిన్ గ్రాస్టింగ్ చెయ్యాలి...".

క్రితం రోజు ధనుంజయరావు కుమార్తె అగ్ని ప్రమాదంలో చిక్కుకుని ఒళ్లు కాలిపోగా మహాదేశాయ్ నర్సింగ్‌హెూమ్‌లో చేర్చారు. "ముప్పైశాతం ఒళ్లు కాలింది కనక ఫరవా లేదు. నెత్తురులోని ప్లాస్మాపోయింది. కొంత చర్మం కాలిన పుళ్లు, కొంత చర్మం కమిలిపోయింది. రెండురోజుల నుంచి వైద్యంతో కాపాడగలిగాం... కాలిన పుళ్లలో క్రిములు చేరాయంటే మీ అమ్మాయి బతకడం కష్టం.

"అయ్యో! డాక్టర్... అలా అనకండి... కోట్లాది రూపాయలకు ఏకైక వారసురాలు... ఎంత డబ్బు అయినా ఖర్చు పెడతాను... మా అమ్మాయి బతకడానికి ఏం వైద్యం చెయ్యాలన్నా, ఎంత ఖరీదైనా ఇచ్చి, ఏర్పాటు వెంటనే చెయ్యండి డాక్టర్...!" కన్నీటితో బతిమిలాడాడు ధనుంజయరావు.

"మొదట ఆమె కాలిన శరీరం మీద పడిన పుళ్లను చర్మంతో... కామన్ చర్మంతో కప్పాలి... కానీ...!"

"కానీ అంటూ ఇంకా మీనమేషాలు లెక్క పెడుతూ కూర్చున్నారా?... వెంటనే చర్మం కోసం ఏర్పాటు చెయ్యలేదా...?" మిసెస్ ధనుంజయరావు కోపంగా అడిగింది.


"సార్... మీ దగ్గర కొట్లకొద్దీ ధనం మూలుగుతోంది... ఎంతైనా ఖర్చు చేయగలిగిన స్థితిమంతులు. కానీ... శరీరంలోంచి చర్మం కోసిచ్చే శిబిచక్రవర్తులు, దధీచి వంటి మహర్షులెవరూ ఇక్కడ సిద్ధంగా లేరే... అయినా మా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాం... మనుష్య చర్మం దొరికేది ఒక్క బొంబాయి ఆస్పత్రిలోనే... ఫ్లైటులో మనిషిని పంపించాం. కానీ ప్రస్తుతానికి అక్కడా రెడీగా లేదట... ఏం చెయ్యడానికీ తోచకనే మిమ్మల్ని వెంటనే రమ్మని ఫోన్ చేసాం..."

"డాక్టర్‌గారూ ఎవరైనా చర్మం ఇవ్వడానికి ముందుకొస్తే కోటి రూపాయలివ్వడానికైనా మేం సిద్ధంగా వున్నాం...!" అంటూ ధనుంజయరావు డాక్టర్ చేతులు పట్టుకున్నాడు...

డాక్టర్ తన చేతులను ఆయన చేతులలోంచి విడిపించుకుంటూ "సార్ మీరెంత డబ్బయినా ఇవ్వగలరు... ఎందుకంటే ధనం బ్యాంకులో రెడీగా ఉంది. ఎప్పుడు పడితే అప్పుడు ఓ చెక్కురాస్తే చేతుల్లోకి వచ్చి పడుతుంది. చర్మం అలాకాదు...! ఏ మనిషి తన శరీరం మీది చర్మం కోసి ఇవ్వడానికి ముందుకొస్తాడు సార్...?" బాదం, పిస్తా, యాపిల్, దానిమ్మ పళ్లు తిని మెరిసిపోతున్న దంపతుల శరీరాలవైపు

చూసాడు డాక్టరు.

"అమ్మా తమరు మీ అమ్మాయిని తొమ్మిది నెలలు మోసి కన్న కన్నతల్లి. మీ శరీరంలోంచి కొంచెం చర్మం మీ అమ్మాయికివ్వండి...?"



# పరోపకారం ఇదం శరీరం

అరిపిరాల సువర్ణ

"నేనామె కన్నతల్లిని కాదు. ఆమె నా కన్న కూతురు కాదు సవితి తల్లిని...!"

"అయ్యా డాక్టర్‌గారూ... నా శరీరంలోంచి తీసుకోండి...!" అని ధనుంజయరావు కూతురికి చర్మం ఇవ్వడానికి సిద్ధపడ్డాడు... అయినా ఆయన భార్య అందుకు ఒప్పుకోలేదు.

"అయ్యయ్యో... ముప్ఫై ఏళ్లకే నన్ను మూల కూర్చోపెట్టాలనా...?" అంటూ సవితి కూతురికి భర్త చర్మం ఇచ్చేందుకు అంగీకరించలేదు.

"మీ ఇద్దరిలో ఎవరూ చర్మం ఇవ్వకపోతే మీ అమ్మాయి బతకదు. ఇలా వాదులాడు కుంటూ కూర్చుంటే అవతల అమ్మాయికి అపాయం ముంచుకొస్తోంది.

"డాక్టర్‌గారూ మేము అయిదు కోట్లు వరకూ అయినా ఇస్తాం... చర్మం ఇచ్చిన వారికి [illegible] మీ ఆస్పత్రిలోని వాళ్ళెవరైనా [illegible] చూడండి... ఇందాక అన్నారే [illegible] ఇంకా ఎవరో అని... వాళ్ళెవరున్నా వెంటనే వాళ్లని పిలిపించండి...!" అన్న [illegible] మాటలకు డాక్టర్ నవ్వు ఆపుకోలేక పోయాడు.

ఆమెకు పురాణజ్ఞానం శూన్యమో, అసలు జ్ఞానమే శూన్యమో అన్నది అర్థంకాలేదు డాక్టర్‌కి... రిసెప్షన్ గదిలోనే ఓ మూలగా నిల్చుని ఇందాకటి నుంచీ వీరి మాటలు వింటున్నది ఓ అభాగ్యురాలైన తల్లి. వారి ముందుకొచ్చి "డాక్టరుగారూ నేనిస్తానండీ... నా శరీరంలోంచి ఎంత చర్మం కావాలన్నా కోసి తీసుకోండి. నాకు కోటి రూపాయలు ఇవ్వద్దు... కానీ... దుఃఖం గొంతు కడ్డంపడి తరువాత చెప్పలేకపోయింది.



హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలో మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగిన జంధ్యాల పాపయ్యశాస్త్రి జయంతి సభలో ప్రసిద్ధ గాయకులు 'గంగాధర్'ని జంధ్యాల స్మారక పురస్కారంతో సత్కరిస్తున్న పద్మభూషణ్ డా॥ సి. నారాయణరెడ్డి. చిత్రంలో శ్రీయుతులు రఘుశ్రీ, డా॥ వోలేటి పార్వతీశం, జి.వి. హరనాథ్, దీక్షితులు, దైవజ్ఞశర్మ ఉన్నారు.

నేను ఇస్తానండీ... అన్న ఆ మాటలు హుస్సేన్‌సాగర్‌లోంచి ఆ బుద్ధ భగవానుడే లేచి వచ్చి అంటున్నాడేమోనన్నంత ఆశ్చర్యంగా ఆమె ను చూసాడు డాక్టరు... దంపతుల కళ్లు ఆనం దంతో మెరిసినై.

బీదరికం కారణంగానే ఆమె చర్మం ఇవ్వడా నికి సిద్ధపడుతున్నదని డాక్టర్‌కి అర్థం అయినా, "అమ్మా తమరెవరమ్మా... చర్మం ఇచ్చేందుకు సిద్ధపడడానికి మీ బీదరికమే కారణం అయినా మీ దుఃఖాశ్రువులు ఇంకేదో శోక కారణమని చెబుతున్నాయి. ఏమిటమ్మా...?" జాలిగా అడి గాడు డాక్టర్.

కానీ సరోజాదేవికి డాక్టర్ అలా అడగడం విసుగనిపించింది... 'అసలే చర్మం ఇచ్చే దాతలే దొరక్క అల్లాడిపోతోంటే ఆ మహాతల్లి ఇస్తానని ముందుకొస్తే చర్మం కోసి తీసుకుని పైసలిచ్చి పంపకుండా ఆమెనీ ప్రశ్నలన్నీ అడుగుతూ కూర్చుని టైమ్ వృధా చేస్తారెందుకో' అని మన సులోనే డాక్టర్ని విసుక్కుంది.

డాక్టర్! నేనో అభాగ్యురాలైన ముగ్గురు పిల్ల లకు తల్లిని... బతకలేక బడిపంతులుగా ఇక పైన బ్రతకలేనని ప్రపంచంలోంచి వెళ్లిపోయా డు నా భర్త... ముగ్గురు పిల్లల బాధ్యతా నామీద పెట్టి. బి.ఎ. పాసైన కొడుకు ఉద్యోగం లేక అల్లాడుతున్నాడు. ఇద్దరు కూతుళ్లు ఏదో వానా కాలపు చదువు చదివి పెళ్లీడుకొచ్చారు...

వారం రోజుల నాడు ఏదో ఆఫీసులో ఇంట ర్వ్యూ కెళ్లిన నాకొడుకు వానలోతడిసి రొంపతో, జ్వరంతో పడకపట్టాడు... జలుబు, జ్వరానికని ఇచ్చే క్రోసిన్ బిళ్లలు కొనుక్కొచ్చి వేసాను... మిరియాలు కషాయం అని నాకు తెలిసిన చిన్నా చితకా వైద్యాలు చేసాను... కానీ జ్వరం ఏ మాత్రం తగ్గలేదు వారం రోజులైనా... నిన్న రాత్రినుంచీ సంధి ప్రేలాపనలు. జ్వరం తీవ్ర తకు తట్టుకోలేకపోతున్నాడు... మా ఇంటికి దగ్గరగా క్లినిక్ పెట్టుకున్న డాక్టర్ కాళ్లా వేళ్లా పడి బతిమిలాడి తీసుకొచ్చి చూపించాను.

"మా అబ్బాయిని పరీక్షించి చూసినాయన వారం నుంచి జ్వరం ఉంటే డాక్టర్‌కి చూపించ కుండా ఆలస్యం చేసి ప్రమాదంలోకి తెచ్చుకు న్నారు... ఈ మందులు కొనితెచ్చి వెంటనే ఏదైనా ఆస్పత్రిలో చేర్పించండి" అని చెప్పి వెళ్లారు. ధర్మాత్ముడు ఫీజు అడక్కుండా...!

"గిన్నె గరిటో పుచ్చుకుని పొరుగిళ్లకెళ్లి ఆవాలో, కందిపప్పో, పంచదార, కాఫీపొడి లాంటి వస్తువులు చేబదులు అడిగినట్లుగా మం దులు ఎవరిళ్లకూ వెళ్లి అడగలేనుగా! ఖరీదైన ఆ మందులు కొనేంత పైసలు నా దగ్గర లేవు డాక్టర్‌గారూ... ఎవ్వరూ ఒక్క రూపాయి కూడా అప్పియ్యరు... ఏం చెయ్యడానికీ తోచక పిచ్చి దానిలా రోడ్డుమీద నడుచుకుంటూ వస్తూ దారి లో మీ నర్సింగ్‌హోమ్ కనిపించి, వైద్యం చెయ్యమని కాళ్లావేళ్లా పడదామని లోపలికొచ్చా నండీ... ఇక్కడ మీరు మాట్లాడుకునేదంతా విన్నాను... నాకు కోట్లు వద్దు... మా అబ్బాయికి వైద్యం చేసి మామూలు మనిషిని చేస్తే చాలు... వాడే మా భాగ్యం అంతా...!" కన్నీటితో బతిమి లాడింది.

"తప్పకుండానమ్మా... మీ కుమారునికి ట్రీట్‌మెంటు ఇచ్చి మామూలు మనిషిని చేస్తాం. మీ ఇంటి అడ్రస్ చెప్పండి... అంబులెన్స్ పంపించి మీ అబ్బాయిని నర్సింగ్‌హోమ్‌కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తాం..." అన్న డాక్టర్‌కి రాజమ్మ తన ఇంటి అడ్రస్ చెప్పింది.

అంబులెన్స్ డ్రైవర్‌కి అడ్రస్ చెప్పి పేషం ట్‌ని, ఆమె కూతుళ్లనీ నర్సింగ్‌హోమ్‌కి తీసుక

[illegible] చెప్పి పంపించాడు డాక్టర్. పేషెంట్ రాగానే అడ్మిట్ చేసుకుని, వెంటనే ట్రీట్‌మెంట్ ప్రారంభించమని డ్యూటీ డాక్టర్‌కి చెప్పాడు.

ఆమెకి టెస్టింగ్ రూమ్‌లో ఫిట్‌నెస్ టెస్ట్‌లన్నీ చేసాడు డాక్టర్... అన్నీ సంతృప్తికరంగా వున్నాయి... డాక్టర్‌కి పెద్ద రిలీఫ్. 'థాంక్ గాడ్' అనుకున్నారాయన.

"అమ్మా! మీ శరీరం మీది నుంచి చర్మం తీసినందువల్ల ఏ లోపమూ రాదు... అవేవీ ఆలోచించకుండాను, ఏమాత్రం భయపడకుండా మీ శరీరం మీద నుంచి చర్మం ఇవ్వడానికి సిద్ధపడిన మీ ధైర్యాన్ని ముందు మెచ్చుకోవాలి... తరువాత అపారమైన మీ పుత్ర వాత్సల్యానికి హ్యాట్సాఫ్ చెప్పాలి..." అని పొగిడాడు డాక్టర్.

"అమ్మా... మీ శరీరంలోని తొడల భాగంలోంచి కొంత చర్మాన్ని, శరీరం వెనక వీపు భాగంలోని కొంత చర్మాన్నీ తీస్తాం... రెండు మూడు వారాలు మీరు ఆస్పత్రిలో వుండాలి... అంతలోగా గాయం మాని చర్మం మామూలుగా అయిపోతుంది... మీకు నొప్పిని తగ్గించే మంచి మందులిస్తాం... పూర్తిగా నయమయ్యే వరకూ ట్రీట్‌మెంట్ చేస్తాం.

"డాక్టర్‌గారూ నా శరీరంలో తల నుంచి పాదాల వరకూ ఎక్కడినుంచైనా ఎంతైనా చర్మం కోసి తీసుకోండి. నాకెంత మాత్రం అభ్యంతరం లేదు... నా కొడుకు బతకాలి. వాడి ప్రాణాలకి అపాయం రాకూడదు... అదే సమయంలో ఆ దంపతులకు ఒక్కత్తే అమ్మాయి అన్నారు... వారికి గర్భశోకం కలుగకూడదు..."

"తప్పకుండానమ్మా... మీరు చేసే త్యాగం వల్ల ఇద్దరి ప్రాణాలు రక్షింపబడతాయి... మీరేం దిగులుపడకండి..." అని డాక్టర్ తల్లికి ధైర్యం చెప్పాడు...

* * *

దేవుడికీ ఓర్వలేని [illegible] వస్తే [illegible]మే...! వారింకా టెస్టింగ్ రూమ్‌లో వుండగానే కొడుకు కోసం వెళ్లిన అంబులెన్స్ ఆమె కొడుకు, కూతుళ్లనెక్కించుకుని తిరిగివచ్చింది.

అంబులెన్స్‌లోంచి అమ్మాయిలిద్దరూ ఏడుస్తూ దిగి, ధనుంజయరావు వద్దకు వచ్చారు. ఆయన్నే డాక్టరనుకున్నారు.

"డాక్టరుగారూ మా అమ్మ ఏది...? ఎక్కడుంది...? వెంటనే మేము మా అమ్మని చూడాలి... మమ్మల్ని మా అమ్మ దగ్గరకు తీసికెళ్లండి... డాక్టర్..." అని అడిగింది ఓ అమ్మాయి.

"నేను డాక్టర్నికానమ్మా... లోపలున్నారు... మీ అమ్మకేం అవలేదు. మీ అన్నయ్యని తీసుకువచ్చారా...?" అని అడిగాడు ధనుంజయరావు.

"సారీ రావుగారూ...! దారిలోనే ఆ కుర్రాడి ప్రాణాలు పోయినై" అని చెప్పి అంబులెన్స్‌తో వెళ్లిన డ్యూటీ డాక్టర్ లోపలికి వెళ్లిపోయాడు.

ధనుంజయరావుకు రక్తం గడ్డకట్టుకుపోయింది... మాట్లాడలేకపోతున్నాడు. ఏం చెయ్యడానికీ తోచడం లేదు. ఆయన భార్య పరిస్థితీ అదే... భర్తని దూరంగా మరోచోటికి తీసికెళ్లింది...

"వీరితల్లినింకా ఆపరేషన్ థియేటర్‌లోకి తీసికెళ్లలేదు. కొడుకు పోయాడని తెలిస్తే ఆమె తన శరీరంలోంచి చర్మం ఇవ్వనంటుంది...!"

"అయ్యో! ఆ తల్లి పుత్రశోకాన్నెలా భరిస్తుందో ఏమిటో...?" తండ్రి తన కూతుర్ని మరిచి ఆ తల్లి కోసం విచారించాడు...!

"అయ్యో మొదట మనమ్మాయి గురించి ఆలోచించకుండా ఆ తల్లి గురించి ఆలోచిస్తారేమిటి...? నేను చెప్పినట్లు చెయ్యండి..."




"చేస్తూనే వున్నానుగా...! ఏం చెయ్యమం టావో చెప్పు...?"

ఇప్పుడే ఎవరికీ ఆ పిల్లాడు పోయాడని ఎవరితోనూ చెప్పొద్దు. ఆ అమ్మాయిలతో వాళ్ల అన్నయ్యకి ట్రీట్‌మెంటు చేస్తున్నారని చెబుదాం.

"ఆపరేషన్ థియేటర్‌లో వున్న డాక్టరుకీ, ఆ తల్లికీ అసలు తెలియనియ్యొద్దు...! కొడుకుని బతికించుకునేందుకే ఆ తల్లి చర్మం ఇవ్వడానికి సిద్ధపడింది... ఇప్పుడా కొడుకే లేడని తెలిస్తే ఇంకెవరికోసం నా శరీరంలోంచి చర్మం కోసి య్యాలనుకుని, ఇప్పుడు ఇవ్వనని బయటకొచ్చే స్తుంది..." అని భార్యాభర్తలిద్దరూ మాట్లాడుకుని అమ్మాయిల వద్దకు తిరిగొచ్చారు.

"అమ్మా! మీరేం దిగులు పడకండి... అమ్మ వచ్చేస్తుంది. అంతవరకూ మీరిద్దరూ ఇక్కడే కూర్చోండి..." అని వాళ్లిద్దరినీ రిసెప్షన్‌లోని కుర్చీలలో కూర్చోబెట్టి, వారిద్దరూ ఆపరేషన్ థియేటర్ ఉన్న ఫోర్త్ ఫ్లోర్ కెళ్లి ఆపరేషన్ థియేటర్ ముందున్న కుర్చీలలో కూర్చున్నారు.

అన్ని టెస్ట్‌లూ తృప్తికరంగా వున్నాయనుకు న్న డాక్టర్ తల్లిని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసికెళ్లి, మత్తుమందిచ్చి, ఆమె శరీరం మీద నుంచి ఎంత అవసరం అనిపిస్తుందో అంత వరకూ చర్మం తీసి, ధనుంజయరావు కూతురు శరీరం ఎక్కువగా కాలిన భాగాలమీద గ్రాస్టిక్ చేసి మూసాడు... ఇప్పుడు పేషెంట్ శరీరం మీద పది శాతం మాత్రమే... అదీ అతి కొద్ది అయిన కాలిన పుళ్లు మాత్రమే వున్నాయి...

ప్రొద్దుననగా ప్రారంభించిన స్కిన్ గ్రాస్టింగ్ పూర్తయ్యేసరికి సాయంత్రం అయింది. అంత వరకూ అలుపనిపించని డాక్టర్‌కి అప్పుడు అల సటగా వుండి, "అబ్బ ఎప్పుడెప్పుడు ఇంటికెళ తానా? అనుకుంటూ ఆపరేషన్ థియేటర్‌లో నుంచి బయటకొచ్చిన డాక్టర్‌కి అక్కడే ఆదుర్దా గా కూర్చున్న ధనుంజయరావు, సరోజనీదేవి దంపతులు కనిపించారు.

అయన్ని చూస్తూనే గాభరాగా లేచి "డాక్టర్ గారూ మా అమ్మాయికెలా వుంది...?" అని ఇద్దరూ ఒకేసారి అడిగారు.

ఇకపై మీ అమ్మాయికేం భయంలేదు... ఆమె ఆయుష్షు గట్టిది. అందుకే సమయానికా తల్లి చర్మం ఇచ్చింది. ఆ భగవంతుడే అమ్మాయిని కాపాడేందుకా అన్నట్లుగా ఆ మాతృమూర్తిని ఈ ఆస్పత్రికి పంపించాడు.

ధనుంజయరావు ఆనందం కట్టలు తెంచుకుంది... రెండు కళ్లల్లోంచి ప్రవహించే ఆనంద బాష్పాలతో డాక్టరు రెండు చేతులనూ పట్టుకుని అదుగుతున్నాడు.

"డాక్టరుగారూ... ఆ మహాతల్లి సమయానికి చర్మం ఇవ్వడానికి సిద్ధపడింది... ఇచ్చింది కూడా... అలా మనుష్యులెవరూ చర్మం ఇచ్చేందుకు రాకపోతే మా అమ్మాయి ప్రాణాలు కోల్పోయి వుండేదా డాక్టరుగారూ...? సవితి తల్లి అడిగింది.

"పాలు తాగే పసి లేగదూడదో, పంది పిల్లదో చర్మం కోసి గ్రాఫ్టింగ్ చేసేవాళ్లం... కానీ వాటి గ్రేడు తక్కువ..." అన్న డాక్టర్ మనసులో... మీ మనసుల్లా అనుకున్నాడు.

"మనుష్యుల చర్మం నిలువ చెయ్యలేరా ఆస్పత్రుల్లో డాక్టర్‌గారూ?"

ఆ... చెయ్యచ్చు... నాలుగు డిగ్రీల సెంటిగ్రేడులో మూడు వారాల పాటు చర్మం నిలువ చెయ్యొచ్చు... ఆ తరువాత అది ఉపయోగించేందుకు పనికిరాదు. వృథా అయిపోతుంది.

"అసలలా నిలువ వుంచేందుకు ఎవరైనా చర్మం ఇవ్వడానికి ముందు కొస్తే కదా... ఆఖరికి చనిపోయినవారి చర్మం ఇవ్వడానికి కూడా వాళ్ల బంధువులు ముందుకు రావడం లేదు...!" అన్న డాక్టర్ మాటలకు దంపతులు ఉలిక్కిపడి మొహామొహాలు చూసుకున్నారు.

"ఏమిటేమిటి...? చనిపోయిన వారి చర్మం బతికున్న వాళ్ల శరీరం మీద అతికించేందుకు పనికొస్తుందా డాక్టర్...?" అన్న వాళ్ల ప్రశ్నకు సమాధానం చెప్పలేదు డాక్టరు.

"మీరు, మీ అమ్మాయి పుణ్యం చేసుకున్నారు... ఆ మహామాత ధర్మమా అని మీ అమ్మాయి నిండు నూరేళ్లు బ్రతుకుతుంది...!"

"అయ్యో డాక్టర్ గారూ! ఆ తల్లి మమ్మల్ని అదృష్టవంతురాల్ని చేసి ఆమె దురదృష్టవంతురాలైంది...!".

"మీరేం అంటున్నారు...?

"ఆ కుర్రాడికి నూరేళ్లు నిండినయ్యి...!" బాధగా అన్నాడు ధనుంజయరావు.

"అంటే ఆమెకొడుకు చనిపోయాడా...?"

"ఆ... అవునండీ...!"

"వాళ్లు నర్సింగ్‌హోమ్‌కి ఎప్పుడొచ్చారు...? ఇప్పుడెక్కడున్నారు...?"


"మీరింకా టెస్టింగ్ రూమ్‌లో ఉండగానే...!"

"ఓ మైగాడ్! అప్పుడే నాతో ఎందుకు చెప్పలేదు...?"

"కొడుకు పోయాడని తెలిస్తే ఆమె చర్మం ఇవ్వనంటుందేమోనని...!" పత్ని సాగదీసింది.

డాక్టర్‌కి మహా కోపం వచ్చింది. "బతికున్న ఆమె చర్మం కోసి ఆమెను బాధించేకంటే చనిపోయిన ఆ కుర్రాడి దేహం మీది నుంచి చర్మం తీసి మీ అమ్మాయి చర్మం మీద గ్రాఫ్టింగ్ చేసేవాళ్లం... నిజంగా మీరు మహా స్వార్థపరులు" వాళ్ల మీద విసుక్కున్నాడు డాక్టరు.

"డాక్టర్‌గారూ మేమా తల్లిని చూసి మాట్లాడ




వచ్చునా...?"

"ఆమెతో ఏ మొహం పెట్టుకు మాట్లాడతారు?... మాట్లాడేందుకు మీ దగ్గర మాటలేమున్నాయి? మూటలు తప్ప...!" అన్న డాక్టర్ మాటల వల్ల ఆయన తమ మీద మహాకోపంగా ఉన్నాడని దంపతులు గ్రహించారు...

మత్తు మందు ప్రభావం నుంచి బయటికొచ్చిన ఆ తల్లి మనసు, చెవులూ కొడుకు ప్రాణాపాయం తప్పించుకున్నాడన్న మాట వినడానికి తహతహలాడుతున్నాయ్... కానీ ఆ తల్లి విన్నది...? కొడుకు తనని వదిలిపెట్టి పరలోకానికి వెళ్లిపోయాడని...

ఆమెకది పెద్దషాక్... కళ్లవెంట అశ్రుధారలను ఆపలేకపోతున్నది... ఆమె రంగుల కల కాస్తా చెదిరిపోయింది. తన కలల పంట అనుకున్న కొడుకు కలగా మిగిలిపోయాడు...

"అమ్మా! దయచేసి ఏడవకండి. మీ అబ్బాయి దేహాన్ని తెచ్చి మీకు చూపించి అతని అంత్యక్రియలు మేము దగ్గరుండి జరిపిస్తాం!" అంటున్న డాక్టర్ మాటలు అంతటి దుఃఖంలోనూ ఆమెను ఆలోచింప చేసినై. కొద్దిగా ఆలోచించి అంది...

"అయ్యా! డాక్టరుగారూ నా కొడుకు శవాన్ని అగ్నికి ఆహుతి చెయ్యొద్దు... వాడి ప్రాణం పోయే ముందు ఓ ప్రాణికి ప్రాణం పోసాడు. వాడు ప్రాణాలతో వుంటే మా ముగ్గురి ప్రాణాలూ కాపాడేవాడు. ప్రాణాలు పోయిన నా కొడుకు శరీరంతో కొంతమంది బతుకులలో వెలుగు చూపించేందుకు అవకాశం కల్పించండి. వాడి కళ్లు, కిడ్నీలు, గుండె, చర్మం ఇంకా ఏయే అవయవాలు మరొకరి బతుకుకు ఉపయోగిస్తాయో అవన్నీ ఉపయోగించండి..." అని దోసిట మొహం దాచుకుని దుఃఖిస్తున్న ఆ తల్లి దుఃఖాన్ని చూసిన ధనుంజయరావు, సరోజనీదేవి మనసులకు చెప్పరానిబాధ కలిగింది...

ఆమె ఆలోచనల ముందు తమ ఆస్తిపాస్తుల విలువెంతో వారికి ఆ క్షణంలో అర్థమైంది.●